అధికారుల్లో టెన్షన్..టెన్షన్

- బీహారీ బాబులకు లూప్ లైన్లేనట
- పాతుకుపోయిన, పైరవీ పోస్టింగ్ అధికారులపై వేటు..?
- ప్రభుత్వ పాలనలో భారీ ప్రక్షాళన

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ యం త్రాంగంలో గడచిన పదేళ్ళుగా చక్రంతిప్పిన సీనియర్ అధికారులు తీవ్రస్థాయిలో టెన్షన్ పడుతున్నట్లు సమాచారం. ఏకఛత్రాదిపత్యంగా, తమతమ శాఖల్లో తామే మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా వ్యహరించి, పెత్తనం చెలాయించిన అధికారులు నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా బదిలీ వేటు పడుతుందనే భయాందోళనలతో కొట్టుమిట్టాడుతున్నారని, మరి కొందరు సీనియర్ అధికారులైతే ముఖ్యమంత్రి అభ్యర్థి రేవంత్‌రెడ్డికి సన్నిహితులైన నాయకుల పేర్లు, వారి సెల్‌ఫోన్ నెంబర్లు సేకరించే పనిలో పడ్డారని కొందరు అధికారులు వివరించారు. ఏ ఇద్దరు అధికారులు కలిసినా బదిలీలు, ప్రక్షాళనలు, దర్యాప్తులకు సంబంధించిన చర్చలే జరుగుతున్నాయని అంటున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం స్థాయిలోని సీనియర్ ఐఎఎస్ అధికారుల దగ్గర్నుంచి హెచ్‌ఓడి కార్యాలయాలు, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల హోదాల్లో పనిచేస్తున్న ఐఎఎస్ అధికారులు, నాన్‌ఐఎఎస్ అధికారుల దగ్గర్నుంచి జిల్లాలు, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే మండల కేంద్రాల స్థా యి వరకూ ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న అధికారులందరికీ వెన్నులో వణుకు పుడుతోందని, గత ప్రభుత్వంలో అన్ని రంగాల్లోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులందరూ ఇప్పుడు కొత్త ప్రభుత్వంలో తమ పరిస్థితి ఎలా ఉండబోతోందనే అంశాలపై చర్చోపచర్చలు జరుపుతున్నారు. ఏడెనిమిది సంవత్సరాలుగా ఒకే పోస్టులో కొనసాగుతూ ఒకే శాఖలోనే పదోన్నతులు పొందుతూ కూర్చున్నచోటనే పదోన్నతులు పొందుతూ పాతుకుపోయిన అధికారులందరికీ బదిలీ వేటు తప్పదని అంటున్నారు. అంతేగాక తమ పెత్తనం, లాబీయింగ్ నడుస్తోంది కదా... అని ఒక్కొక్క అధికారులు సగటున మూడు నుంచి గరిష్టంగా ఏడు విభాగాలకు కార్యదర్శులుగా, ముఖ్యకార్యదర్శులు, కమీషనర్‌లుగా వ్యవహరిస్తూ మరికొందరు అధికారులకు కనీసం పోస్టింగ్‌లు కూడా ఇవ్వకుండా వెయిటింగ్‌లో పెట్టిన దారుణాలన్నింటిపైనా కొత్త ప్రభుత్వానికి పక్కా సమాచారం ఉందని, అంతేగాక బీహారీ గ్యాంగ్‌గా పురుగాంచిన కొందరు అధికారులపైన అనేక రకాల ఫిర్యాదులు కూడా వచ్చాయని, ఎన్నికలకు ముందు నుంచే ఆ బీహారీ గ్యాంగ్‌పైన సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డికి అనేక ఫిర్యాదులు కూడా వెళ్ళాయని, ఆ గ్యాంగ్‌పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనేక సభలు, మీడియా సమావేశాల్లో కూడా రేవంత్ అనేక ఆరోపణలు చేశారని కూడా ఆ నాయకులు గుర్తు చేశారు. ఎంతో హుందాతనంగా, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాల్సిన కొందరు సీనియర్ ఐఎఎస్ అధికారులు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేశారనే అంశాలపైన నూతన ముఖ్యమంత్రి అభ్యర్థి రేవంత్‌రెడ్డికి స్పష్టమైన సమాచారం ఉందని ఆ నాయకులు వివరించారు. ముఖ్యంగా అత్యంత కీలకమైన ఆర్థికశాఖ, రెవెన్యూశాఖ, పోలీస్‌శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, స్టాంపులురిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్ శాఖ, జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఏ, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు, భవనాలు, జాతీయ రహదారుల శాఖ, వైద్యఆరోగ్యశాఖల్లో పనిచేస్తున్న ఐఎఎస్ అధికారులు, నాన్‌ఐఎఎస్ అధికారులు, వారి పనితీరుపైన స్పష్టమైన అవగాహన ఉందని వివరించారు. అంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా ఖాతరు చేయకుండా, మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను అస్సలు పట్టించుకోకుండా, అమర్యాదగా ప్రవర్తించిన ఐఎఎస్ అధికారులు కూడా ఎక్కువగానే ఉన్నారని, వారందకీ తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆ నాయకులు వివరించారు. ఎమ్మెల్యే హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళితే కనీసం విన్నపాలు స్వీకరించకపోగా, ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా కనీస మ ర్యాదలు పాటించకుండా అమర్యాదగా ప్రవర్తించిన అధికారులు కూడా ఉన్నారని, వారిపై తప్పకుండా తగిన చర్యలు ఉంటాయని అన్నారు. అవినీతి, అక్రమాలను అరికట్టకపోయినా ఫర్వాలేదు గానీ సీనియర్ ఐఎఎస్ అధికారులై ఉండి కూడా అక్రమాలను ప్రోత్సహించడమే కాకుండా ప్రజా ప్రయోజనాలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలను కూడా భంగం కలిగించే విధంగా వ్యవహరించిన బ్యూరోక్రాట్లకు తగిన గుణపాఠం చెప్పడం తథ్యమని ఆ నాయకులు వివరించారు. కొందరు అధికారులైతే చేతిలో అధికారం ఉంది కదా..అని నచ్చిన వారికి, పెద్ద మొత్తా ల్లో ముడుపులు సమర్పించిన వారికి అడ్డగోలుగా, అడ్డదారుల్లో పదోన్నతులు కల్పించారని, అలాంటి అధికారులకు సంబంధించిన సమాచారం కూడా సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డి దగ్గర ఉందని, ఇప్పటికే రేవంత్‌రెడ్డి డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న ఐటి నిపుణులు వద్ద సమగ్ర సమాచారం ఉందని ఆ నాయకులు వివరించారు. అంతేగాక కొందరు అధికారులకు సంబంధించిన అవినీతి, అక్రమాలే కాకుండా వారు చేసిన కుంభకోణాలకు సం బంధించిన సమగ్ర సమాచారం, తగిన సాక్ష్యాధారాలు కూడా ఉన్నాయని తెలిపారు. అందుకే యుద్ధప్రాతిపదిక న ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని భారీగా ప్రక్షాళన చేసేందుకు నిర్ణయించారని తెలిపారు. అంతేగాక ధరణి పోర్టల్ పేరుతో జరిగిన అక్రమాలు, కుంభకోణాలు చేసిన వారిలో గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధుల కంటే కొందరు సీనియర్ అధికారుల పాత్రే అధికంగా ఉందని వివరించారు. ఇక మెజారిటీ జిల్లాల కలెక్టర్లపై కూడా బదిలీ వేటు పడుతుందని అన్నారు. భూముల యాజమాన్య హక్కులను పరిరక్షించి ప్రజల్లో అ శాంతిని, ఆందోళనలను, ప్రజల భూముల సమస్యలను పరిష్కరించాల్సిన కలెక్టర్లే పేదల భూముల యాజమాన్య హక్కులను తారుమారు చేసిన ఘనులు కూడా ఉన్నారని, అలాంటి అధికారులకు చాలా పెద్ద శిక్షలు ఉంటాయని సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా ఉండే కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివరించారు. ఇవన్నీ లొసుగులు భారీగా ఉన్నాయి గనుకనే ఐఎఎస్, నాన్‌ఐఎఎస్ అధికారులు, మెజారిటీ కలెక్టర్లు తీవ్రస్థాయిలో టె న్షన్ పడుతున్నారని అన్నారు. ఇప్పటికే కొందరు అధికారులు సీఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డికి హితులు, సన్నిహితు లు, ఆయన కుటుంబసభ్యుల కోసం, వారి అడ్రస్‌లు, ఫోన్ నెంబర్ల కోసం వాకబు చేస్తున్నారని, కానీ ప్రభుత్వ ప్రక్షాళనలో భాగంగా ఎవ్వరెన్ని రికమండేషన్లు తెచ్చినా, ఎంత తీవ్రంగా లాబీయింగ్ చేసినా ప్రజా కంటకులుగా ప్రవర్తించిన అధికారులకు తగిన శిక్షలు ఉంటాయని ఆ నాయకులు చాలా గట్టిగా చెబుతున్నారు. ఎలాంటి శిక్ష లు ఉంటాయి... ఎంత మందిపై బదిలీ వేటు పడుతుం ది... ఎవ్వరెవ్వరిని లూప్‌లైన్‌లోకి పంపిస్తారు... సమర్థత ఉండి కూడా లూప్‌లైన్‌లో ఉన్న అధికారులకు కీలకమైన పదవుల్లో పోస్టింగ్‌లు లభిస్తాయా? లేదా? అనే అంశాలపై క్లారిటీ రావడానికి మరో వారం పది రోజుల సమయం పడుతుందని ఆ నాయకులు వివరించారు.

డిసెంబర్ 13లోపు పార్లమెంట్‌పై దాడి చేస్తాం

ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపు

న్యూఢిల్లీ : డిసెంబర్ 13లోపు భారత పార్లమెంట్‌పై దాడి చేస్తామని బెదిరిస్తూ ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ పన్నూన్ వీడియో విడుదల చేశాడు. తనను ఇటీవల కొందరు చంపాలని ప్రయత్నించారని వారి ప్రయత్నాలు విఫలమయ్యాయని పేర్కొన్నాడు. 2001 డిసెంబర్ 13న పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగింది. దీనిని ఉదహరిస్తూ పార్లమెంట్‌పై దాడి చేస్తామని బెదిరించడం సంచలనం కలిగిస్తోంది. పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగి డిసెంబర్ 13తో 22 ఏళ్లు పూర్తవుతాయి. 2001 పార్లమెంట్ దాడి దోషి అఫ్జల్‌గురుని వీడియోలో చూపిస్తూ ఢిల్లీ బనేగా ఖలిస్థాన్ అనే శీర్షికతో పోస్టర్‌ను ప్రదర్శించాడు. అందులో ఢిల్లీ ఖలిస్థాన్‌గా మారుతుందని అన్నాడు. తనను చంపడానికి భారత ఏజెన్సీలు పనిచేశాయని, వారి కుట్రలు విఫలమయ్యాయని, ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటానని తెలిపాడు. సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 22న ముగుస్తాయి. ఈ సమావేశాల సందర్భంగా పార్లమెంట్‌పై దాడి చేస్తామని బెదిరించడంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. దీంతో ఢిల్లీలో అలర్ట్ ప్రకటించారు. భద్రతాసంస్థలు దీన్ని సీరియస్‌గా తీసుకున్నాయి. పార్లమెంట్ ప్రాంగణం మొత్తం భద్రతను కట్టుదిట్టం చేశాం. సమావేశాలు జరుగుతున్నప్పుడు.. మేం అత్యంత అప్రమత్తంగా ఉంటాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అనుమతించం. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని భద్రతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను పెంచినట్టు తెలిపారు. పన్నూన్ వెనుక పాకిస్థాన్‌కి చెందిన ఐఎస్ఐ సంస్థ ఉన్నట్టు భారత అధికారులు భావిస్తున్నారు. అమెరికాలో పన్నూని హతమార్చడానికి కొందరు ప్రయత్నించారని అంతర్జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి. అతను భారతలో నిషేధించిన యూఎస్ ఆధారిత సిక్కుల ఫర్ జస్టిస్ చీఫ్‌గా ఉన్నాడు. భారత్ మోస్ట్‌వాంటెడ్ టెర్రరిస్టు లిస్టులో కూడా ఉన్నాడు.

100కి పైగా వెబ్‌సైట్లపై కొరడా

పార్ట్‌టైమ్ జాబ్‌ల పేరిట నిరుద్యోగులకు టోకరా

న్యూఢిల్లీ: ఆర్థిక నేరాలకు సంబంధించిన అక్రమాలకు పాల్పడుతున్న 100కి పైగా వెబ్‌సైట్లపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. విదేశాలకు చెందిన నటులు నిర్వహిస్తున్న ఈ వెబ్‌సైట్లు ప్రధానంగా పార్ట్ టైమ్ ఉద్యోగాలను ఆశిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగ యువజనులే లక్ష్యంగా ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వ అధికారికంగా బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ పరిధిలోని వెర్టికల్ నేషనల్ సైబర్‌క్రైమ్ థ్రెట్ అనాలిటిక్స్‌యూనిట్(ఎన్‌సిటిఎయు) గత వారం ఈ వెబ్‌సైట్లను గుర్తించి వాటిపై వేటు వేయాలని భారతీయ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌కు సిఫార్సు చేసింది. దీని ఆధారంగా సిఫార్సు చేయగా కేంద్ర ఎలెక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఈ వెబ్‌సైట్లను బ్లాక్ చేసినట్లు ప్రభుత్వం తన ప్రకటనలో తెలిపింది. ఈ వెబ్‌సైట్లు ప్రజల నుంచి చట్టవిరుద్ధంగా పెట్టుబడులను సేకరించి వాటిని అక్రమ మార్గాల ద్వారా విదేశాలకు తరలిస్తున్నట్లు తేలిందని ప్రభుత్వం తెలిపింది. అటువంటి సైబర్ నేరగాళ్లు ఉపయోగించే ఫోన్ నంబర్లను, సోషల్ మీడియా అకౌంట్లకు సంబంధించిన వివరాలను వెంటనే సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు తెలియచేయాలని ప్రభుత్వం ప్రజలను కోరింది.

యూనియన్ బ్యాంక్ Union Bank of India — అస్సెట్ రికవరీ బ్రాంచ్, నం. 249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038.
రుణగ్రహీతకు అమ్మకం గురించి తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 6(2)/ 8(6)
రుణగ్రహీత కమ్ తనఖాదారు: 1) మెసర్స్ ఎ-1 కోల్డ్ స్టోరేజ్ ప్రై.లిమిటెడ్, ప్రతినిధిగా డైరెక్టర్లు శ్రీమతి దువ్వూరు వారిజ మరియు శ్రీమతి బొల్లు హైమావతి, ఎఫ్.నం. జి-1 6-3-1104, ప్రీయా సర్‌ప్రైస్ అపార్ట్‌మెంట్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ. 2) డైరెక్టర్లు : శ్రీమతి దువ్వూరు వారిజ భర్త శ్రీ డి. సుబ్బరామి రెడ్డి, ఇ.నం. 36, సంతోష్‌నగర్, మెహిదీపట్నం, హైదరాబాద్. 3) శ్రీమతి బొల్లు హైమావతి భర్త శ్రీ బి. శ్రీనివాస రావు, జి-3, విశిష్ట అపార్ట్‌మెంట్స్, కొత్తపేట, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. హామీదారులు : శ్రీ కొలను శ్రీనివాస్ రెడ్డి తండ్రి లేట్ శ్రీ తులసి రెడ్డి, ఇ.నం. 1-2-47/4 & 5, నిజామ్‌పేట్ రోడ్, నిజామ్‌పేట్ గ్రామము, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ మరియు శ్రీ బొల్లు బోయిన శేఖర్ తండ్రి శ్రీ బి. ముత్యాలు ఇ.నం. 3-83/1/ఎ/2/1, గోకుల్ నివాస్ అపార్ట్‌మెంట్, నిజామ్‌పేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్.
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 2002 క్రింద రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు మెస్సర్స్ ఎ-1 కోల్డ్ స్టోరేజ్ ప్రై. లిమిటెడ్‌కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది 15.02.2023 ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాలాసగర్ బ్రాంచ్ (ఇప్పుడు అస్సెట్ రికవరి బ్రాంచ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్) సెక్యూర్డ్ క్రెడిటార్‌చే నిర్ణీత కాల వ్యవధిలోగా బకాయిలు చెల్లించమని మిమ్మల్ని కోరడమైనది. మీరు నిర్ణీత కాల వ్యవధిలోగా సదరు నోటీసులు పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి తేది: 10.05.2023న స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంక్‌కు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరికాగలదు. ఆస్తి రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా తెలియజేయబడును.
అందువలన, మీరు అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ఖర్చు చేసిన వ్యయాలతోపాటు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8)లో పేర్కొన విధంగా మీ ఆస్తిని విడిపించుకోవచ్చును.
ఆస్తి షెడ్యూలు: మెసర్స్ ఎ-1 కోల్డ్ స్టోరేజ్ ప్రై.లిమిటెడ్, ప్రతినిధిగా డైరెక్టర్లు శ్రీమతి దువ్వూరు వారిజ మరియు శ్రీమతి బొల్లు హైమావతి కి చెంది ఉండి, తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల గ్రామం & గ్రామ పంచాయతి వద్ద గల ఎ. 1.04 గుంటలు (ఎ. 5.37గుంటలలో) విస్తీర్ణం కలిగి ఉండి సర్వే నం.లు 453/ఎలోని భూమి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఉదండపూర్ రోడ్డు మరియు నందిని గ్రీన్ హౌజ్ ఫామ్స్ ప్రై.లిమిటెడ్, దక్షిణం: శాంతయ్య భూమి తూర్పు: ఖదీర్ భూమి, పశ్చిమం: భూమి యజమానులు మరియు నందిని గ్రీన్ ఫామ్స్ ప్రై. లిమిటెడ్ యొక్క భూమి.
తేది: 15.11.2023 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహేష్ బ్యాంక్ ESTD. 1978 — ఆంధ్రప్రదేశ్ మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ (మల్టి-స్టేట్ షెడ్యూల్డ్ బ్యాంక్)
ప్రధాన కార్యాలయం: డోర్ నెం.8-2-680/1 & 2, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. ఫోన్ నెం. 23437103, 105, 106 & 114, 23431824 & 1825.
WWW. apmaheshbank.com Email : info@apmaheshbank.com
బ్రాంచ్: డి.నెం. 1-15-1/3, 1వ అంతస్తు, వాటర్ ట్యాంక్ ప్రక్కన, డా॥ ఎ.ఎస్.రావు నగర్, కాప్రా, హైదరాబాద్- 500062. ఫోన్ 040 23437104, 23437109
స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 2తో చదవబడు సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఆంధ్రప్రదేశ్ మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు 24.11.2021తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం శ్రీ శాంతంగారి శ్రీనివాస్ గౌడ్ తండ్రి శ్రీ శాంతంగారి వెంకటేశం వారిని నోటీసు నందు తెలియజేయబడిన బకాయి మొత్తం: 22.11.2021 నాటికి రూ. 31,37,793.67 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల తొంభై మూడు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) మరియు 01.11.2021 నుండి 2.00% జరిమానా వడ్డీతో పాటు 12.00% వంతున తదుపరి వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు 05.12.2023న బాంధవ్యాయంగా స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనను మొత్తము 04.12.2023 నాటికి రూ. 28,68,642.67 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల నలభై రెండు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) మరియు 01.12.2023 నుండి తదుపరి వడ్డీ కొరకు ఆంధ్రప్రదేశ్ మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఎ ఎస్ రావు నగర్ బ్రాంచ్ వారి చార్జికి లోబడియుండునని ముఖ్యముగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
స్థిరాస్తి వివరణ
శ్రీ శాంతంగారి శ్రీనివాస్ తండ్రి శ్రీ శాంతంగారి వెంకటేశంకి చెంది ఉండి తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, రెవెన్యూ గ్రామం నాగారం, దమ్మాయిగూడ గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 398 & 399లలోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, 1880.00 చ.అ.ల ఆర్.సి.సి. కట్టుబడి ప్రదేశముతో 150.00 చ.గ.లు లేదా 125.40 చ.మీ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.54లో నివాస ఇంటి నెం. 6-60 యావదాస్తి. సరిహద్దులు:
ఉత్తరం: ఫ్లాట్ నెం. 53, దక్షిణం: ఫ్లాట్ నెం.55,
తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం.41.
సం/- అధీకృత అధికారి
తేది: 05.12.2023 ఆంధ్రప్రదేశ్ మహేష్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రదేశం: హైదరాబాద్ మల్టి-స్టేట్-షెడ్యూల్డ్ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ Union Bank of India — మధురా నగర్ బ్రాంచ్-17121, ఎం.ఆర్. రెసిడెన్సి, యూసుఫ్‌గూడ మెయిన్ రోడ్, హైదరాబాద్-500045.
వాహనం అమ్మకం
మేము వాహనాల వేలం నిర్వహించుచున్నాము, వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

క్ర. సం.	రుణగ్రహీత పేరు	వాహనం నెంబరు	వాహనం తయారి & మోడల్	రిజర్వు ధర రూ.
1	శ్రీ పల్లె నాగరాజు	TS09UC4301	MARUTI DZIRE LDI BSIV/10-2018	3,30,000/-

వేలం తేదీ & సమయం : 10.01.2024న మ॥ 03.00 గం.లకు
బయానా మొత్తం బిడ్ దాఖలుకు ఆఖరి తేది : 10.01.2024 మ॥ 2.00 గం.లకు
వేలం ప్రదేశం: మధురా నగర్ బ్రాంచ్, ఎంఆర్ రెసిడెన్సి, యూసుఫ్ గూడ మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500045.
ఆఫర్ లెటర్ మరియు రిజర్వు ధరలో 10% బయానా నిమిత్తం హైదరాబాద్ వద్ద చెల్లించబడే విధంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మధురా నగర్ బ్రాంచ్ పేరున తీసిన డి.డి.తో పాటు సీల్డ్ కొటేషన్‌లు కోరబడుచున్నవి. (గెలుపొందిన బిడ్డర్లకు వాపస్ చేయబడును) గెలుపొందిన బిడ్డరు ఆఫర్ మొత్తంలో 25% మొత్తాన్ని నగదు/ డి.డి. రూపంలో వెంటనే చెల్లించవలెను మరియు మిగిలిన మొత్తాన్ని అమ్మకం తేదీ నుంచి 7రోజులలోగా చెల్లించవలెను, వాహనం "ఎక్కడ ఎలాఉన్నది అక్కడ అలాగే" నిబంధనపై వేలం చేయబడును. ఏకారణం తెలుపకుండా ఆఫర్ / కొటేషన్ స్వీకరించు / తిరస్కరించు లేదా వేలం వాయిదా వేయు రద్దుచేయు అధికారం అధీకృత అధికారి కలిగిఉన్నారు. తనిఖీ తేది: 06-01-2024. తదుపరి వివరాలకు సంప్రదించండి: 9493622861.
తేది: 05.12.2023, ప్రదేశము: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda — బ్యాంక్ ఆఫ్ బరోడా (ఇ-విజయా బ్యాంక్), బోయిన్‌పల్లి బ్రాంచ్ (6467), ఫోన్: 8367788255, ఇ-మెయిల్: VJBOWE@bankofbaroda.co.in
వాహన ఇ-వేలము సంక్షిప్త ప్రకటన
దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువపెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి పొందడమైనది/ జప్తు చేయడమైనది మరియు వాటిని "ఏది ఎక్కడ ఏలా ఉన్నది అది అక్కడ అలా మరియు ఏది ఏలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన వేలము చేయబడును.
రుణగ్రహీత పేరు: చిదిగి సోమశంకరప్ప
బకాయిల మొత్తం: రూ. 13,50,391/- + 10.05.2023 నుండి నేటి వరకు వడ్డీ + ఇతర వ్యయములు వగైరా అదనము (ఏవైన చెల్లించియున్నచో మినహాయించబడును).

క్ర. సం.	ఆస్తుల వివరణ	మార్కెట్ ధర రూ.	రిజర్వు ధర రూ.	ధరావత్తు రూ.
1	Vehicle: HYUNDAI VERNA 1.5 CRDI MT S+ Reg No: TS08JL5233; CH. No: MALC741FLNM363519 E. No: D4FANM721705; MFG/ Model: SALOON/SEDAN Colour: POLAR WHITE; MFG Month/ Year: 2022	రూ. 12,58,000/-	రూ. 10,50,000/-	రూ. 1,05,000/-
		కనీస బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-		

ఇ-వేలం తేది/రోజు/సమయం: 22.12.2023న శుక్రవారము మ. 12.00 గం॥ నుండి సా. 06.00 గం॥ వరకు.
బిడ్డు దాఖలుకు ఆఖరి తేది: 21.12.2023న గురువారము సా. 04.00 గం॥లోగా
ఆస్తుల తనిఖీ తేది & సమయం: 21.12.2023న గురువారము ఉ. 10.30 గం॥ నుండి సా. 04.00 గం॥ల వరకు
బయానా (ఇఎండి): 10% మొత్తాన్ని డిజిగ్నేటెడ్ ఖాతాకు 21.12.2023న గురువారం సా. 04.00 గం॥లలోగా RTGS/NEFT/Fund Transfer ద్వారా డిపాజిట్ చేయవలెను. వాటి వివరాలు దిగువ ఇవ్వబడినవి. ఖాతా పేరు: న్యూ ఇంటర్‌మీడియరీ అకౌంట్, ఖాతా నం. 64670015181219, IFSC కోడ్: BARB0VJBOWE (Fifth Character is Zero), బ్యాంక్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, వాహనము ఉంచిన ప్రదేశం: శ్రీ సాయిరాం పార్కింగ్‌యార్డ్, హస్తినాపురం, నాగార్జున సాగర్ రోడ్, హైదరాబాద్.
ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:
1) ఎటువంటి ముందస్తు కారణము తెలపకుండా అందిన అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచ్చు లేదా నిరాకరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి